# సింధూ నాగరికథ

1. హరప్పా నాగరికత కాలంలో వరి పండించిన ప్రాంతం?

ఎ) కాళిభంగన్ బి) లోథాల్

సి) చాన్హుదారో డి) మొహంజొదారో

2. హరప్పా ప్రజలు ''శివున్ని 'నటరాజు'గా మలిచిన ముద్ర'' ఏ ప్రాంతంలో లభించింది?

ఎ) చాన్హుదారో బి) లోథాల్

సి) బన్వాలి డి) కుంతసి

3. హరప్పా నాగరికత ఏ ప్రాంతాల్లో విలసిల్లింది?

ఎ) పంజాబ్, రాజస్థాన్, గుజరాత్

బి) పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్

సి) హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ

డి) గుజరాత్, హర్యానా, ఢిల్లీ

4. హరప్పా నాగరికతలో ప్రధాన పంటలు?

ఎ) గోధుమ, బార్లీ బి) నువ్వులు, ఆవాలు

సి) వరి, బఠాణీ డి) పత్తి, చెరకు

5. సింధూ నాగరికతలో కనిపించే మూడు ప్రధాన లక్షణాలు?

ఎ) కాల్చిన ఇటుకలు వాడకం, మురుగునీటి పారుదల వ్యవస్థ, అటవీ జంతువుల పెంపకం

బి) స్నానవాటికలు, కృత్రిమ నీటి పారుదల వ్యవస్థ, కుండల తయారీ

సి) ఎడారులు, నదులు, జంతు సంబంధ అంశాలు

డి) భవనాలు, నగర నిర్మాణం, ఖననం చేసే విధానం

6. కాంబే అఖాతానికి అనుసంధానం చేసి నిర్మించిన ఇటుక నిర్మాణం బయటపడిన నగరం?

ఎ) లోథాల్ బి) సుత్కజెండర్

సి) చాన్హుదారో డి) అమ్రి

7. సింధూ నాగరికతలో తలుపులు, కిటికీలు వెనుక భాగంలో అమర్చడానికి కారణం?

ఎ) కాలుష్యం నుంచి రక్షణ కోసం

బి) ప్రధాన రహదారి నుంచి వచ్చే శబ్ద కాలుష్యం నివారించడానికి

సి) ఎ,బి

డి) దొంగల నుంచి రక్షణ కోసం

**8. హరప్పా నాగరికతలో వ్యాపార కేంద్రం?**

ఎ) హరప్పా బి) కాళీభంగన్

సి) లోథాల్ డి) సుర్కటోడా

**9. సింధూ ప్రజలు ముద్రలు ఉపయోగించడంలో ఉద్దేశం?**

ఎ) మత, కర్మ సంబంధ విషయాల కోసం

బి) వాణిజ్యం కోసం

సి) ఎ, బి డి) ప్రతీకలుగా

**10. హరప్పా ప్రజలు ఉపయోగించిన ముద్రల్లో ఎక్కువగా కనిపించే జంతువు?**

ఎ) మూపురంతో కూడిన ఎద్దు

బి) ఏనుగు

సి) ఖడ్గమృగం డి) పులి

**11. హరప్పా ప్రజలు రాళ్లకు బదులు కాల్చిన ఇటుకలు వాడటానికి కారణం?**

ఎ) రాళ్లు లేకపోవడం

బి) ఆనాటి వాతావరణానికి ఇటుకలే సరైనవి

సి) రాళ్లు ముక్కలు చేయడానికి కావాల్సిన ఇనుప పరికరాలు లేకపోవడం

డి) ఇటుకలు వరద తాకిడిని తట్టుకోగలవు

**12. హరప్పా ప్రజల ప్రధాన వస్తు దిగుమతి?**

ఎ) లోహసామగ్రి

బి) ధాన్యపుగింజలు

సి) టెక్స్‌టైల్స్

డి) పింగాణి వస్తువులు, విలువైన రాళ్లు

**13. హరప్పా నాగరికతలో లోథాల్, చాన్హుదారాల్లో ప్రధాన పరిశ్రమ?**

ఎ) నౌకా నిర్మాణం బి) పూసల తయారీ

సి) చేనేత డి) లోహ

**14. ప్రాచీన శిలాయుగపు మానవుడి ప్రధానవృత్తి?**

ఎ) వ్యవసాయం బి) పశుపోషణ

సి) చేపలు పట్టడం

డి) వేట, ఆహారాన్వేషణ

**15. సింధూ నాగరికత లక్షణాలు ఏ ప్రాంతంలో కన్పిస్తాయి?**

ఎ) సుమేరియా బి) చైనా

సి) ఈజిప్ట్ డి) పైవన్నీ

16. సింధూ నాగరికత ఏ అంశంలో ప్రత్యేకత సంతరించుకుంది?

ఎ) నగర నిర్మాణం బి) డ్రైనేజీ నిర్మాణం

సి) స్నానవాటిక – కళానైపుణ్యం

డి) పైవన్నీ

17. సింధూ ప్రజల ప్రధాన ఆరాధ్య దైవం?

ఎ) పశుపతి బి) ఇంద్ర, వరుణ

సి) అమ్మతల్లి డి) విష్ణు, బ్రహ్మ

18. సింధూ నాగరికతలో ఓడరేవు పట్టణం?

ఎ) లోథాల్ బి) సుర్కటోడా

సి) బాలాకోట్ డి) పైవన్నీ

19. హరప్పా నాగరికతకు చెందిన ఏ పట్టణాలు భారతదేశంలో లేవు?

ఎ) హరప్పా, మొహంజొదారో

బి) లోథాల్, కాళిభంగన్

సి) రణగుండా, బాలాకోట్

డి) ఎ,సి

20. సింధూ ప్రజలకు తెలియనిది?

ఎ) ఇనుము బి) రాగి

సి) గుర్రం డి) ఎ,సి

21. సింధూ ప్రజలను పాలించింది?

ఎ) పూజారులు బి) రాజులు

సి) వ్యాపారులు డి) సభలోని పెద్దలు

22. మృతుల దిబ్బగా పిలిచే నగరం?

ఎ) మొహంజొదారో బి) లోథాల్

సి) కాళిభంగన్ డి) ఎ,బి

23. హరప్పా నాగరికత విస్తీర్ణం మిలియన్ చదరపు కిలోమీటర్లలో?

ఎ) 13.1 బి) 31.1

సి) 1.3 డి) 22.13

24. సింధూ నాగరికతకు సమకాలీన నాగరికత కానిది?

ఎ) ఈజిప్ట్ బి) మెసపటోమియా

సి) సుమేరియా డి) పర్షియా

25. ఇరాన్ సరిహద్దుకు సమీపంగా ఉన్న సింధూ నాగరికత పట్టణం?

ఎ) సుర్కటోడా బి) సుర్కజెండార్

సి) అలంగీర్‌పూర్ డి) మాండా

**26. 'జోగ్' సంస్కృతి అభివృద్ధి చెందిన రాష్ట్రం?**

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా

సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

**27. 'ఇనాంగావ్'లో దొరికిన దేవతా విగ్రహం?**

ఎ) శివుడు బి) మాతృదేవత

సి) శ్రీకృష్ణుడు డి) విష్ణువు

**28. హరప్పా ప్రజలు పనిముట్లు, ఆయుధాలు దేనితో తయారుచేశారు?**

ఎ) రాయి బి) రాగి

సి) రాయి- కంచు డి) ఇనుము

**29. రాగి, రాతి నాగరికత మొదట ఎక్కడ ప్రారంభమైంది?**

ఎ) ఉత్తరప్రదేశ్ బి) రాజస్థాన్

సి) అలంగీర్‌పూర్ డి) లోథాల్

**30. సింధూ నగరాల్లో పెద్ద నగరం?**

ఎ) మొహంజొదారో

బి) లోథాల్

సి) దోలవీర డి) కాళీబంగన్

**31. భారత్‌లో బయల్పడిన రెండో అతి పెద్ద పట్టణం?**

ఎ) లోథాల్ బి) కాళీబంగన్

సి) బన్వాలీ డి) రాఖీగర్హ్

**32. 'చాన్హుదారో' నగరంలో తవ్వకాలు చేపట్టిన వారు?**

ఎ) ఆర్.ఎస్.బిస్త్ బి) ఎ. ఘోష్

సి) మజుందార్ డి) ఆర్.డి.బెనర్జి

**33. 'కాళీబంగన్' ఏ భాషా పదం?**

ఎ) సంస్కృతం బి) సింధు

సి) బ్రిజ్‌బాష్ డి) హిందీ

**34. సింధూ ప్రజల కాలం నాటి పత్తిని సిండన్ అని ఏ దేశస్థులు పిలిచారు?**

ఎ) గ్రీకు బి) పర్షియన్

సి) ఈజిప్ట్ డి) చైనా

**35. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి ఆర్కిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎవరు?**

ఎ) సర్‌జాన్ మార్షల్ బి) మేకే

సి) మార్టిమఫ్ వీలర్ డి) బెనర్జి

**36. సింధూ నాగరికత సమకాలీన కొత్త రాజధాని పేరు?**

ఎ) ఏథెన్స్ బి) నాసస్

సి) స్పార్టా డి) మాసిడోనియా

**37. గర్భం నుంచి చెట్టు మొలచినట్టుండే స్త్రీ మూర్తి విగ్రహం ఎక్కడ లభించింది?**

ఎ) హరప్పా బి) మొహంజొదారో

సి) లోథాల్ డి) బన్వాలి

**38. సింధూ ప్రజలు'ఆనకట్ట' నిర్మించిన ప్రాంతం?**

ఎ) లోథాల్ బి) హరప్పా

సి) దోలవీర డి) మొహంజొదారో

**39. సింధూ లిపి చిత్ర లేదా బొమ్మల లిపి అని ప్రకటించినవారు?**

ఎ) హిబ్రూస్ బి) హీరాస్

సి) మేకే డి) ఎస్.ఆర్.రావు

**40. వీటిలో అవాస్తవం?**

ఎ) హెచ్ ఆకారంలోని సమాధులు హరప్పాలో బయటపడ్డాయి

బి) గొప్ప ధాన్యాగారం, స్నానవాటిక మొహం జొదారోలో బయటపడ్డాయి

సి) భూమిని దున్నిన గుర్తులు కాళిభంగన్‌లో బయటపడ్డాయి

డి) పశుపతి ముద్ర హరప్పాలో బయట పడింది

**41. మొహంజొదారోలో లభించినవి?**

ఎ) నాట్యం చేస్తోన్న స్త్రీ

బి) గడ్డపు వ్యక్తి

సి) పశుపతి ముద్ర

డి) ఎ,బి

**42. 'ప్రీ హిస్టరీ' అనే పదం తొలిసారి ఉపయోగించి నవారు?**

ఎ) దాంసన్ బి) విల్సన్

సి) పీటర్సన్ డి) మార్షల్

**43. 'క్వార్ట్‌రైజ్‌డ్ మానవుడు' అని ఏ యుగపు మానవుడిని అంటారు?**

ఎ) పాతరాతి బి) మధ్యరాతి

సి) నవీనరాతి డి) పైవేవీ కావు

**44. ప్రీ హిస్టరీ కాలంలో తరచుగా కనిపించే పదం 'మెన్‌హిర్' అంటే?**



SAKSHI

ఎ) సమాధులు బి) పంట భూములు

సి) నదీ లోయలు డి) రాతి పరిశ్రమలు

**45. మానవ జాతులను వర్గీకరించినవారు?**

ఎ) కమియాడే బి) గుహా

సి) పుట్ డి) హెన్రీ

**46. 'అఘ్యూల్' అంటే?**

ఎ) ఫ్రాన్స్‌లోని సోమ్‌నదీ లోయ

బి) ఆది మానవుడి మరో పేరు

సి) ఆది మానవుడు వాడిన రాతి గొడ్డలి

డి) ఏవీ కావు

**47. తమిళనాడులోని పల్లవరంలో రాబర్ట్ బ్రూస్ పూట్ రాతిగొడ్డళ్లు కనుగొన్న సంవత్సరం?**

ఎ) 1834 బి) 1794

సి) 1805 డి) 1863

**48. రాగితో తయారు చేసిన గొడ్డళ్లు లభించిన ప్రదేశం?**

ఎ) జోర్వే బి) చందోలి

సి) దైమాబాద్ డి) ఎ, బి మాత్రమే

**49. 'సవర్' నది సమీపంలోని ఒకే ఒక సింధూ సంస్కృతి ప్రదేశం?**

ఎ) అమ్రీ బి) దైమాబాద్

సి) ధోలవీర డి) అలంగీర్‌పూర్

**50. సింధూ నాగరికత పతనానికి సంబంధించి అవాస్తవం?**

ఎ) ఆర్యుల దాడి – వీలర్

బి) సింధూ వరదలు – డెల్స్

సి) అగ్ని సంభవం – పిగాట్

డి) భూకంపం – మాక్స్‌ముల్లర్

### సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | బి | 2 | ఎ | 3 | ఎ | 4 | ఎ | 5 | డి |
| 6 | ఎ | 7 | ఎ | 8 | సి | 9 | ఎ | 10 | సి |
| 11 | డి | 12 | డి | 13 | బి | 14 | డి | 15 | ఎ |
| 16 | డి | 17 | సి | 18 | డి | 19 | డి | 20 | డి |
| 21 | ఎ | 22 | డి | 23 | సి | 24 | డి | 25 | బి |
| 26 | సి | 27 | బి | 28 | సి | 29 | బి | 30 | సి |
| 31 | డి | 32 | ఎ | 33 | బి | 34 | ఎ | 35 | సి |
| 36 | బి | 37 | ఎ | 38 | సి | 39 | డి | 40 | డి |
| 41 | డి | 42 | బి | 43 | ఎ | 44 | ఎ | 45 | బి |
| 46 | ఎ | 47 | డి | 48 | డి | 49 | బి | 50 | డి |